పత్రికాప్రకటన కాకినాడ, ఏప్రిల్ 12, 2018.

డా.బాబా సాహెబ్ అంబేధ్కర్ రాజ్యాంగ రచన చేసి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసారని ఆయన అడుగు జాడలలో అందరూ నడవాలని కాకినాడ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం తెలిపారు.

గురువారం కాకినాడ సామాన్య ఆసుపత్రి ప్రాంగణంలో జెఎసి ఉద్యోగ సంఘాల అసోయేషన్ ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, డా.బి.ఆర్ అంబేధ్కర్ విగ్రహాలను ఎమ్.పి తోట నరసింహం, సిటీ ఎమ్.ఎల్.ఎ వనమాడి వెంకటేశ్వరరావు శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు తదితరులు ఆవిష్కరించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్.పి తోటనరసింహం మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మన దేశ స్వాతంత్ర్యం కొరకు అహర్నిశలు పని చేసి సాధించిన ఘనత ఆయనకేదక్కుతుందన్నారు. బ్రిటిష్ పరిపాలన తెల్లవారి అజమాయిషి నుండి భారత ప్రజలను రక్షించుటకు శాంతి, సహనం, అహింసా సిద్ధాంతాలతో ఉద్యమాలు చేపట్టి స్వాతంత్ర్య సముపార్జనకు పాటు పడ్డారని ఎమ్.పి తెలిపారు. అలాగే డా.బి.ఆర్ అంబేధ్కర్ బడుగు, బలహీన వర్గాల వారే కాకుండ దేశం మొత్తం ప్రజల కొరకు రాజ్యాంగాన్ని నిర్మించి వాటిలోని చట్టాలు అమలు జరిగేలా పని చేసారన్నారు. రోజుకు కొన్ని వేల మంది వచ్చే జిజిహెచ్ లో ఈ మహాత్ముల విగ్రహాలు స్థాపించడం ద్వారా వారిని స్మరించుకొవచ్చని రాబోయే తరాలకు వారి గురించి తెలియజేయాలని ఆయన చెప్పారు.

శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ విద్య ద్వారా దేనినైనా సాధించవచ్చని అందరు చదువుకొని వృద్ధి చెందితే పేద, గొప్ప తేడాలువుండని అంబేధ్కర్ చదువుకొని ప్రజల అభివృద్ధికి కృషి చేసారన్నారు. అంబేధ్కర్ రాజ్యాంగం రచించి ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారని చెప్పారు. జిజిహెచ్ లో మంచి నిపుణతగల వైద్యులు వున్నారని 3-4 వేల మంది ఈ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని ప్రజలకు మంచి సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, డా.బి.ఆర్ అంబేధ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ ఆసుపత్రిలో భవనాలు పాతవైనందున కొత్త భవనాలు నిర్మించాలని చెప్పారు. ఉద్యోగ సంఘాలు ఈ ఆసుపత్రికి కోటి 80లక్షలు ఇచ్చినందున వాటితో అవసరమైన కొత్త భవనాలు నిర్మించాలన్నారు. ఈ జిజిహెచ్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 25లక్షలు, కేంద్రప్రభుత్వం 15లక్షలు మంజూరు చేసిందని వాటికి తన వంతు సహాయంగా 10లక్షలు ఇస్తానని వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జెఎసి జిల్లా అధ్యక్షులు బూరిగ ఆశీర్వాదం మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి ఉద్యోగులు కోటి 80 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే హుద్ హుద్ తుఫానులో రెండు రోజులు వేతనం ఉద్యోగులు విరాళంగా ప్రభుత్వానికి అందజేసారన్నారు. జిల్లా కలెక్టరు అనుమతి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పర్యవేక్షణలో జిజిహెచ్ లో దేశ నాయకులైన మహాత్మాగాంధీ, డా.బి.ఆర్.అంబేధ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రాఘువేంద్రరావు, ఆర్ ఎమ్ సి ప్రిన్సిపాల్ డా.ఆర్ మహాలక్ష్మి, ఆర్ఎమ్ఓ సుధీర్ కుమార్, కార్పొరేటర్ లక్ష్మీకాంతం, వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)